RNI No. APTEL . 2008/26479 Postal Reg. No. R&D/RNP/HSE/897/2015-17: Date of Publication 5th of every month. Postage Date: 9th of every month

# క్షత్రియ ప్రభ

తెలుగు మాస పత్రిక

# KSHATRIYA PRABHA

సంపుటి: 08 సంచిక: 4 హైదరాబాద్ ఫిబ్రవరి 2016 పేజీలు: 16 వెల ₹. 10/-



ఈ సంచికలో ఏమున్నాయంటే...


- వ్యవసాయమే ఊపిరిగా... రంగరాజు
- స్ఫూర్తి కెరటం... ఆకర్ష్ వర్మ
- ప్రభుత్వాలకు క్షత్రియ సహకారం
- ఖండవల్లి సమితి సేవా తత్పరత
- సంక్రాంతి సంబరాలు
- భారతీయ నదుల పాశస్త్యం
- మహిళా కబడ్డీ పోటీలు
- యుద్ధతంత్ర నిపుణుడు శివాజి

॥ విద్యయామృత మశ్నుతే ॥

# KSHETRA

## CENTRE FOR EXCELLENCE IN EDUCATION

*" It is not unemployement that is the major problem, It is the question of un-employability that is the major crisis in this competitive arena "*

*- Dr. APJ Abdul Kalam*

- KSHETRA Coaching Institute's commitment is to deliver result oriented courses.
- We cover needful content to get employability.
- KSHETRA is destination for students looking for employable skills enhance.

## COURSES OFFERING

**Banks**

- SBI – POs & Clericals
- IBPS – POs & Clericals

**English Language**

- Communication Skills
- Soft Skills
- Personality Development

**RRB (Railway recruitment board)**

- Non-technical
- Technical

**Police**

- SI & Constable

**Medical Training**

- Medical transcription
- Medical coding
- **Job guarantee for competent Student.**

**Finishing School for Graduates**

- CRT, Skills Enhancement Program (Aptitude, English & Interview skills)

**SSC (Staff Selection Commission)**

- CGL Tyre I & II (Combined Graduate Level Exams)
- Data entry and multi tasking
- Paramilitary forces exams

**HIGH LIGHTS of the Courses :**

- Short cut techniques without using formulas and minimum use of pen.
- Full time library facility with all kinds of study materials from different publishers.
- Computer lab facility with internet.
- Provides exhaustive and latest study material.
- Weekly tests, Grand tests, Online tests, Previous papers explanation.
- Eminent faculty (master trainers) with proven track record.

**Plot No. 43, H.No. 8-2-248/1/7/43, Nagarjuna Hills, Panjagutta, Hyderabad - 500 082.**
**Email : kshetra.cee@gmail.com**

*Visit us for more details or call us at*
*Phone number :* 040-23355244, 99634 64949, 99494 79696

# ఎడిటర్ వాయిస్

## కలసి నడుద్దాం



సంక్రాంతి పండుగ మీ కుటుంబాలకు శోభ చేకూర్చి మిమ్మల్నందరినీ సంతోషంలో ముంచివేసిందని భావిస్తున్నాను. సంక్రాంతి సంబరాలతోపాటు పాడిపంటలు, సంపదలు మీ కుటుంబాలను మరింత ఆనందపరవశులు చేశాయి. అంతేకాదు ఆంధ్ర ప్రాంతం, హైదరాబాద్ నగరంలోని క్షత్రియ సమితులు, సంఘాలు, కుటుంబాలు కార్తీక వనభోజనాలలో పాల్గొని సామాజికవర్గ ఐక్యతను చాటి చెప్పడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. కార్తీక మాసం ఆధ్యాత్మిక సమావేశాలతో అందరిలో సదాలోచనలు కలిగించింది. సంక్రాంతి పర్వదినాలు, కార్తీక మాసం ప్రతి గ్రామంలో ప్రాంతంలో, దేశ విదేశాల్లో క్షత్రియ కుటుంబాలను ఒక చోటకు చేర్చి సంఘటిత శక్తిగా తయారు చేసి సామాజిక వర్గాన్ని మరింత బలోపేతం చేశాయి. ఐక్యత పెంపొందించాయి. కుటుంబ సభ్యుల మధ్య బాంధవ్యాలు, విలువలను పటిష్ఠపరచేందుకు ఇదొక మహత్తర అవకాశమయింది.

వృత్తి వ్యాపారాలు, చదువు, బతుకు తెరువు వెదుక్కుంటూ క్షత్రియ సామాజిక వర్గ కుటుంబాలు, వ్యక్తులు దూరాభారం,కొత్త ప్రదేశం అని ఆలోచించకుండా అసంఖ్యాకంగా తరలివెళుతున్న సమయంలో అనుబంధాలు, బాంధవ్యాలు మరింత బలోపేతం చేసుకోవలసిన సమయం ఆసన్నమయింది. స్వస్థలాల నుంచి ఇతర ప్రాంతాలకు కుటుంబాలకు దూరంగా వెళుతున్నందు వల్ల ఆప్యాయత, అనురాగం, అనుబంధాలకు దూరం కావలసివస్తున్నది. ఈ విశాల ప్రపంచంలో కాలుపెట్టినా ఉనికి, మనుగడ, ఐక్యత కాపాడుకునేందుకు, కుటుంబాలలో పునర్వైభవం వెల్లి విరిసేందుకు ఈ ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు సమితులు, సంఘాలు, పెద్దలు తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఇలాగే కుటుంబ బంధాలు మరింత గట్టిపడి ఒకరికొకరు తోడుగా, నైతికత పెంచుకుంటూ వ్యక్తులుగా ఉన్నతంగా ఎదిగేందుకు సంస్కృతి, సాంప్రదాయం, విలువలు కాపాడుకునేందుకు భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రయత్నాలు జరగాలి. కుటుంబ బాంధవ్యాలు పటిష్ఠం చేసుకునేందుకు సామాజిక వర్గం కృషి కొనసాగాలి. అందుకే 'కలసి ఉంటే కలదు సుఖం' అన్నారు. సామాజికవర్గమంతా కలిసి నడవాలి. అప్పుడే అందరం కళకళలాడుతూ ఉంటాం !

ఎడిటర్
**రమేష్ దాట్ల**

# ఆశావాదం



మన ఆలోచనలు ఆశావాదం వైపు, లేదా నిరాశావాదం వైపు పయనించవచ్చు. ఒకే కాలంలో ఈ రెండు ధోరణులు మన ఆలోచనలను ప్రభావితం చేయలేవు. ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే స్ఫురణలో మెదులుతుంది. ఆశావాదులు ఉత్సాహంతో సంతృప్తిగా కనుపిస్తారు. ఎన్ని కష్టనష్టాలను ఎదుర్కోవలసి వచ్చినా ఆందోళన చెందక చొరవతో ముందుకు సాగిపోతారు. ధైర్యంతో వ్యవహరిస్తారు. కొత్త వ్యూహాలను రూపొందించుకుంటారు. వైఫల్యాల నుండి గుణపాఠాలను నేర్చుకొని చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేయకుండా అభివృద్ధి పథంలో పయనించ గలుగుతారు. వారి మానసిక శక్తి, శరీర దాయధ్యం వారికి అండగా వుండి విజయాలను చేకూర్చుతుంది.

ఆలోచనలు నిరాశావాదం వైపుకు లాగితే విచారంగా నిరుత్సాహంగా భయాందోళనలకు లోనై వ్యవహరిస్తాం. అప్పుడు వైఫల్యాల నుండి గుణపాఠాలను నేర్చుకోలేం. అందువల్ల చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తుంటాం. తత్ఫలితంగా దోషమనస్తత్వంతో కుంగిపోతాం. ఆ సందర్భాలలో తరచూ అనారోగ్యం కలుగుతుంది. అనేక కష్టనష్టాలకు లోను కావలసి వస్తుంది. ఆలోచనలు నిరాశావాదం వైపుకు మొగ్గుతున్నప్పుడు వాటిని గుర్తించి అదుపు చేసే నేర్పును క్రమ క్రమంగా సంతరించుకోవాలి. ఉదాహరణకు 8 సందర్భాలలో విజయం సాధించి 2 సందర్భాలలో వైఫల్యం చెందినప్పుడు నిరాశావాదులు ఆ వైఫల్యాలకే ప్రాధాన్యత నిచ్చి తమ విజయాలను మర్చిపోతారు. వారి మనోఫలకంపై వారి వైఫల్యాలే చిత్రీకరించబడ్డాయి. అప్పుడు చాల చికాకుతో వ్యవహరిస్తారు. వైఫల్యాల నుండి గుణపాఠాలను నేర్చుకోరు. నిరాశా నిస్పృహలు వారి శక్తి సామర్థ్యాలను సద్వినియోగం కానివ్వవు. వారి జ్ఞాపక శక్తి కూడా క్షీణించి ఇంతకు ముందున్న సామర్థ్యం కూడా క్రమ క్రమంగా తగ్గిపోతుంది. అసలు సామర్థ్యం పెరగనయినా పెరుగుతుంది. లేక తగ్గిపోతుంది. సామర్థ్యం నిలకడగా వుండదు.

ఆశావాదుల సామర్థ్యం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతుంది. నిరాశావాదుల సామర్థ్యం క్రమ క్రమంగా క్షీణిస్తుంది. అందువల్ల వైఫల్యాలు మానసిక సంక్షోభాన్ని కలిగిస్తున్నపుడు ఇంతకు ముందు లభించిన విజయాలను గూర్చి మననం చేసుకోవాలి. అలాంటి విజయాల నుండి లభించిన సంతోషం, సంతృప్తిని కలిగించే విషయాలను ఆలోచించుకొని ప్రాధాన్యతా క్రమంలో వాటి పట్టీలను తయారు చేసుకోవాలి. ఆలోచనలను నిరాశావాదం వైపు లాగటానికి ప్రయత్నించినప్పుడు సంతోషాన్ని, సంతృప్తిని కలిగించే ఆలోచనలను ప్రవేశపెట్టి నిరాశను కలిగించే ఆలోచనలను నెట్టేయాలి.

–నందిరాజు రాధాకృష్ణ


ఎడిటర్
**రమేష్ దాట్ల**
✆ : 99490 35745
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
**నందిరాజు రాధాకృష్ణ**
✆ : 98481 28215
పబ్లికేషన్స్ కన్సల్టెంట్
**కె.రఘురామరాజు**
✆ : 98493 50555




*వివేకుడు వ్యవహార సలహాలకోసం ఎదురుచూస్తే, మూర్ఖుడు పొగడ్తల కోసం ఎదురుచూస్తాడు.*

# సమాజ సంక్షేమమే సదాశయం, వ్యవసాయమే ఊపిరి

**మ**నం మన కుటుంబమే కాదు మన చుట్టూ ప్రజలు, సమాజం, గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశం సుసంపన్నంగా ఉండాలనే తాపత్రయం. ఆ దిశలో కృషి ఉన్నవారే ఆదర్శనీయులు. స్ఫూర్తి ప్రదాతలు. యువత భవిత తీర్చిదిద్దాలని, రాష్ట్రం పాడిపంటలతో, సుఖ సంతోసాలతో తులతూగాలని ఆకాంక్షించి ఆ మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి దోహదపడడమే సహృదయుల లక్షణం. ఆ మార్గంలో అడుగులు వేసుకుంటూ ముందుకు సాగి లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి మన శ్రీ దాట్ల రంగరాజు. వ్యవసాయం ఊపిరిగా చేసుకున్న గోదావరి తీరం వీరి స్వగ్రామం. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలం చెరుకుమిల్లి వాస్తవ్యులు దాట్ల రాఘవరాజు – బంగారమ్మ దంపతుల కుమారుడు శ్రీ రంగరాజు. 1933 నవంబర్ 11న జన్మించిన ఈయన ఉన్నత పాఠశాల విద్య గుంటూరు జిల్లా గురజాల, ఇంటర్మీడియట్ గుంటూరు ఎసి కళాశాల, బి.కామ్ డిగ్రీ విజయవాడ ఎస్.ఆర్.ఆర్., సి.వి.ఆర్ కళాశాలలో పూర్తి చేశారు. ఈయన అగ్రజులు శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తి చేపట్టి ఎ.పి. క్షత్రి సేవా సమితి, హైదరాబాద్ వ్యవస్థాపక కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తించారు.



శ్రీ దాట్ల రంగరాజు

నిర్మాణ, వ్యవసాయ రంగాలతో శ్రీ రంగరాజు జీవితం ముడివేసుకున్నది. 1956లో నాగార్జునసాగర్ డామ్ నిర్మాణ కార్యక్రమాలను ఎ.సి.సి. సంస్థ తరఫున నిర్వర్తించారు. 1963–64లో ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ వర్క్, హైదరాబాద్ చాప్టర్ పాలన, ఆర్థిక విభాగాలు పర్యవేక్షించారు. తదనంతరం 1964లో ఇ.ఐ.డి. ప్యారీ ఎరువుల సంస్థలో జూనియర్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టి పాలనానుభవింతో పాటు, మార్కెటింగ్ నైపుణ్యం, వ్యవసాయ, ఆర్థిక విషయాలలో మెలకువలు తెలుసుకున్నారు. వ్యవసాయధారిత ఉత్పత్తులను విపణిలో దూసుకుపోయేలా కృషి చేశారు. 1985లో నాగార్జున ఫెర్టిలైజర్ కెమికల్స్ సంస్థ మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు.

సంస్థ వాటా ధనం పెరుగుదలకు, విత్తన కార్యక్రమం విస్తృత అమలుకు, విపణిలో ఇతర ఉత్పత్తులతో పోటీకి తట్టుకుని సంస్థ అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేశారు. ఎన్.ఎఫ్.సి.ఎల్. సంస్థ పంటల పరిరక్షణ శాఖలను నెలకొల్పి ఐదేళ్ల వ్యవధిలోనే భారతదేశంలో వ్యాపారంలో అగ్రగామిగా నిలిచేలా శ్రమించారు. విధాన రూపకల్పన నిర్ణయంలో వ్యవసాయ ఇన్‌పుట్ రంగంలో అపార అనుభవం గడించి, నిపుణులుగా గుర్తింపు పొందారు. 1998 ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసినా ఎన్.ఎఫ్.సి.ఎల్. సంస్థల డైరెక్టర్‌గా కొనసాగుతూ వ్యవసాయ రంగానికి సేవలందిస్తున్నారు. వ్యవసాయ ఆధారిత ఆర్థిక పరిణతి సాధించడం లక్ష్యంగా శ్రీ రంగరాజు అహరహం అంకిత భావంతో శ్రమిస్తున్నారు. నూతన ప్రక్రియలకు రూపకల్పన చేస్తున్నారు. ఫలితాలు సాధించి సన్న, చిన్నకారు రైతులు సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నారు.

వ్యవసాయం, పండ్ల తోటలు పెంపకంలో నూతన విధానాలు చేపట్టి వాణిజ్య పంటలు, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమలు అభివృద్ధి చెందాలని, ఆవుపేడ ద్వారా ఇంధన ఉత్పత్తి చేసి వ్యవసాయానికి స్వయం సమృద్ధి సాధించలన్నది శ్రీ రంగరాజు ఆశయం. వ్యవసాయా ధారిత పరిశ్రమలు వేళ్ళూనుకుని అభివృద్ధి సాధించాలన్నిది ఆయన తపన.

మారుమూల గ్రామంలో 2005 సంవత్సరంలో 2.8 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో ఒక విద్యుత్ ప్లాంటును, మెయిజ్ (మొక్కజొన్న) ప్రొసెసింగ్ పరిశ్రమ స్థాపించి 25 వేర్వేరు రకాల పిండి పదార్థాలను తయారు చేసి స్థాయికి తీసుకెళ్ళారు.

వ్యవసాయాన్ని లాభాదాయకంగా మార్చి, సన్న – చిన్నకారు రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలన్న తపన ఆయనలో రోజురోజుకూ పెరుగుతున్నది. రైతులకు గిట్టుబాటు ధరలు లభించి వారి వ్యవసాయం నిరాటంకంగా సాగాలన్నది ఆయన లక్ష్యం. ఇంతేకాక సామాజిక సేవా, విద్యావ్యాప్తి. పేదలను ఆదుకోవడం ఆయన ఊపిరిగా చేసుకుని అనేక కార్యక్రమాలు సాగిస్తున్నారు. పేద విద్యార్థులకు ఫీజులు, ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు, విద్యా సంస్థలో పరిశుద్ధ మంచినీటి ప్లాంటులు, వైద్య శిబిరాలు, చికిత్స సహాయం ఆయన దైనందిన కార్యక్రమాల్లో బాగాలు. పేదలకు ఉచిత నేత్ర పరీక్షలు జరిపి, కళ్ళ జోళ్ళు ఇచ్చేందుకు ఎల్.వి. ప్రసాద్ నేత్ర సంస్థకు ఆయన విరాళం అందజేశారు. 2015–2016లో ఆయన నూతన ఆలోచనలు కొబ్బరికాయల ప్రొసెసింగ్ యూనిట్ నెలకొల్పడానికి దోహదపడింది. పూర్తిస్థాయిలో ప్లాంట్ పని ప్రారంభిస్తే రోజుకు లక్ష కొబ్బరికాయల వినియోగంతో ఆహార ఉత్పత్తులు తయారవుతాయి. తద్వారా విదేశీ మారకం ఆర్జించవచ్చు. 5 వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధి కలుగుతుంది. కొబ్బరి తోటల పెంపకంలో సరికొత్త ఒరవడులు సృష్టించవచ్చు.

దాతృత్వంలో శ్రీ రంగారాజు అందెవేసిన చెయ్యి. ఉదారంగా భారీ మొత్తాలు సంస్థలకు విరాళం అందజేశారు. ఆల్ ఇండియా క్షత్రియ ఫెడరేషన్‌కు 5 లక్షల రూపాయలు, దక్షిణ భారత క్షత్రియ ఫెడరేషన్‌కు 10 లక్షల రూపాయలు, కె.ఎస్.ఎస్. విశాఖపట్నం శాఖకు 10 లక్షల రూపాయలు, విజయనగరం క్షత్రియ సంక్షేమ సంఘానికి 3.75 లక్షల రూపాయలు, పూసపాటిరేగలో 'రాజుల సావిడి' క్షత్రియ భవన నిర్మాణానికి 3 లక్షల రూపాయలు అందజేసి ఉదారతను చాటుకున్నారు.

వీరి భార్య శ్రీమతి సీతాదేవి. దాట్ల తిరుపతి రాజు (శివాజి), రాఘవరాజు (రఘు), వివేకానందరాజు (బుజ్జి) వీరి కుమారులు. వీరి కుమార్తె శ్రీమతి శ్రీదేవి. రంగారాజు గారి ఆశయసిద్ధితో కుటుంబం మొత్తం నిరంతరం కృషి చేస్తున్నది. ◆



*విజ్ఞానం ఉన్నది అని గర్వించడమంత అజ్ఞానం మరొకటి లేదు.*

# సేవాయజ్ఞంలో స్ఫూర్తి కెరటం - అల్లూరి ఆకర్ష్ వర్మ



**తూ**ర్పు గోదావరి జిల్లా రామేశ్వరం సొంతూరు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం చూపించాలని చిన్నప్పట్నుంచి ఆలోచించే వాడు. డబ్బులిస్తే సమస్య సమసిపోదు. దానికి మూలం ఏంటో తెలుసుకొని మందు వేయాలి. 'ఐఐటీ ఫర్ విలేజెస్' కార్యక్రమంలో భాగంగా చాలా గ్రామాలు తిరిగినపుడు నిరక్షరాస్యత అనే పెద్ద సమస్య కనపడింది. దానికి పరిష్కారం చూపించే దిశలో భాగంగా 'వీ ద ఛేంజ్ మిషన్' ప్రారంభించాడు. ఈ సదాశయంలో మూడువేల మంది జత కలిశారు. శివతేజ మేడసాని, పాల్ రోహిత్, ప్రశాంత్ మారుతీ, జెనీఫ్, ప్రశాంత్, శ్రావ్యలతో పాటు చాలామంది సహకరించారు. సలహాలిచ్చారు. వారి సహకారంతో తన వంతుగా సమస్యల పరిష్కారంలో ముందుకెళ్తున్నాడు. అయితే తనలో సమాజసేవ అనే బీజాలు పడటానికి స్ఫూర్తిగా నిలిచింది మాత్రం "నాన్న రంగరాజే" అంటాడు మన హీరో అల్లూరి ఆకర్ష్ వర్మ. సమాజ సేవలకు గుర్తింపుగా అశోకా యూనివర్సిటీ ఏటా ఇచ్చే 'యంగ్ ఇండియా ఫెలోషిప్'కి ఆకర్ష్ వర్మను ఎంపిక చేసింది. అమెరికా ఎన్జీవో టీచ్ ఫర్ ఇండియా పురస్కారం అందుకున్నాడు, ప్రస్తుతం ఐఐఎం-కోజికోడ్‌లో పబ్లిక్ పాలసీ, ఎకానమీలో ఎంబీఏ చేస్తున్నాడు. ఆపదల్లో ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం... అనాథాశ్రమానికెళ్లి పిల్లలతో గడపడం... సమాజ సేవ అంటే ఇంతేనా? కానే కాదంటాడు అల్లూరి ఆకర్ష్‌వర్మ!! "వీ ద ఛేంజ్ మిషన్" వ్యవస్థాపకుడు... నైపుణ్యం ఉన్నవాళ్లు తమ తెలివితేటలు పంచడం... మేనేజ్‌మెంట్ తెలిసినవాడు నలుగుర్ని ఒక్కతాటిపైకి తేవడమే సిసలైన ప్రజా సేవ అంటాడు. గుర్తింపుగా యంగ్ ఇండియా ఫెలోషిప్ అందుకున్నాడు. టీచ్ ఫర్ ఇండియా పురస్కారం దక్కించుకున్నాడు... ఆ పాతికేళ్ల స్ఫూర్తికెరటం మన ఆకర్ష్ వర్మ.

### 'కలాం' అడుగుజాడ

ఇంటర్ వరకు ఆకర్ష్ చదువు సొంతూరు, వైజాగ్‌లో సాగింది. ఆపై ప్రతిష్టాత్మక ఐఐటీ-మద్రాసులో సీటు రావడంతో చెన్నై చేరాడు. మొదట్నుంచీ పిల్లల మనస్తత్వం తెలుసుకోవడం అతడికిష్టం. వారాంతాలు, సెలవుల్లో తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ బడులు సందర్శించేవాడు. ఇదిలా ఉండగా 2011లో మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్‌కలాం ఐఐటీ-మద్రాసుకొచ్చారు. సేవా దృక్పథం ఉన్న ఆకర్ష్ ఆయన్ని కలిస్తే 'నీలో నాయకత్వ లక్షణాలున్నాయి ఏదైనా స్వచ్ఛంద సంస్థ ప్రారంభించి ఇతరులకు మార్గదర్శకుడిగా నిలు' అన్నారు కలాం. ఆ స్ఫూర్తితో 2012 అక్టోబరు 2న మరో మిత్రుడితో కలిసి wethechangemission.org ప్రారంభించాడు.



సేవ చేయాలనుకునే వారిని, అవసరాల్లో ఉన్నవారికి కలపడమే వీ ద ఛేంజ్ మిషన్ లక్ష్యం. అదీ డబ్బుల ప్రమేయం లేకుండానే. ఇంజినీరింగ్, ఆర్ట్స్, ప్రతి కాలేజీలో సేవా దృక్పథం ఉన్నవాళ్లని కూడగట్టి వాళ్లని ఓ జట్టుగా మార్చి కళాశాలల చుట్టుపక్కల ఉన్న సమస్యలు, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా ఏ కార్యక్రమాలు చేస్తే బాగుంటుందో సలహా ఇస్తుంది. ఫోన్, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌ల ద్వారా సభ్యులంతా అనుసంధానం అవుతారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్లు, తగ్గించడం వీధి పిల్లలకు పాఠాలు చెప్పడం, మౌలిక సదుపాయాలు అందించడం, అనాథలు, అంగవైకల్యం ఉన్నవారు, వృద్ధులకు సేవ చేయడం, రక్తదానం., ఇవీ సంస్థ ప్రాథమిక లక్ష్యాలు. చదువు మధ్యలోనే బడి మానేస్తున్న పిల్లలకు కొత్త పద్ధతుల్లో మళ్లీ చదువువైపు మళ్లేలా ప్రోత్సహిస్తారు. స్కాలర్‌షిప్‌ల వివరాలు చెబుతారు. నైతిక విలువలు, ప్రాథమిక హక్కుల రక్షణ, స్వతంత్రత, సాధికారిత మానసికస్థైర్యం పెరిగేలా ఈ శిక్షణ కార్యక్రమాలు రూపొందించారు.

వీ ద ఛేంజ్ స్వచ్ఛంద సంస్థలతో కూడా కలిసి పనిచేస్తోంది. జనరేషన్ యువ అనే సంస్థ వైజాగ్ వీధుల్లో భిక్షాటన చేసే పిల్లలను చేరదీసి చదువు చెప్పిస్తుంది. మిషన్ సభ్యులు అనాథలు, భిక్షాటన చేసే పిల్లలు కనిపిస్తే ఈ సంస్థకు అప్పగిస్తారు. ఇలా తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, బీహార్, పశ్చిమబెంగాల్‌లోని మూడువేలమంది సభ్యులు లీడ్ ఇండియా, బ్లడ్‌క్రాస్ సొసైటీ, సుభిక్ష, చైల్డ్ ఎయిడ్ ఫౌండేషన్, వీ కెన్, స్ట్రీట్ లైట్స్, పాంచజన్య ఛారిటబుల్ ట్రస్ట్. అనే స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులతో భాగస్వాములయ్యారు. గ్రామీణ విద్యార్థులకూ చేరువ కావాలనే ఉద్దేశంతో 2013లో 'అన్నపూర్ణ ఫౌండేషన్' పేరుతో మరో ఎన్జీవో ప్రారంభించాడు ఆకర్ష్. దీని తరవున ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి ప్రయత్నిస్తున్నాడు.

బీహార్ దర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్లు తగ్గించడానికి 'లెర్న్ టు ప్లే' అనే కాన్సెప్ట్ ప్రారంభించింది వీ ద ఛేంజ్. దీనిద్వారా తరగతిలోనే గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ఆటపాటల ద్వారా పిల్లలకు చదువు చెబుతారు. ఈ విధానం బీహార్, తమిళనాడులోని కొన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వెదిరేశ్వరం, రామేశ్వరం ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు 'స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం' రూపొందించారు. ఇద్దరు ఐఐఎం-కోల్‌కత్తా గ్రాడ్యుయేట్ల నేతృత్వంలో ఏడాది పాటు ఈ పరిశోధన అధ్యయనం కొనసాగింది. 2013లో ఉత్తరాఖండ్‌లో వరదల్లో చాలామంది తెలుగువాళ్ళు చిక్కుకుపోయారు. ఆకర్ష్ అప్పుడు ఎయిర్ ఇండియాలో ఇంటర్న్‌షిప్ చేస్తున్నాడు. వరదల్లో చిక్కుకున్న వారిని ఈ యువశక్తి అదుకుని ప్రాణపాయం నుంచి తప్పించింది.

బీటెక్ ప్రాజెక్టులో భాగంగా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఏడాదిపాటు కష్టపడి 'కృత్రిమ చర్మం' తయారు చేశాడు ఆకర్ష్. ఓ స్వచ్ఛంద సంస్థ ఇచ్చిన రక్తంలో నుంచి సేకరించిన ప్రత్యేక మెటీరియల్‌తో లేజర్ మిషన్‌లో ఈ కృత్రిమ చర్మాన్ని సృష్టించాడు. ఈ టెక్నాలజీకి బయటి దేశాల్లో ముప్పై లక్షల రూపాయలు ఖర్చైతే, కేవలం లక్ష రూపాయల వ్యయంతో రూపొందించాడు ఆకర్ష్ ◆

# ప్రభుత్వాలకు నిర్మాణత్మక సహకారానికి క్షత్రియులు సంసిద్ధం



సేవాభావం, ఆత్మీయ అనురాగాలు పుణికి పుచ్చుకున్న క్షత్రియులు అజాత శత్రువులని తెలంగాణా పంచాయిత్, ఐ.టి. శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కొనియాడారు. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఎక్కువగా స్థిరపడిన క్షత్రియులకు తమ ప్రభుత్వం సంపూర్ణ తోడ్పాటునందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించిన దరిమిలా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన క్షత్రియులు విద్యా, ఉపాధి, వ్యాపార రంగాలకు సంబంధించి ప్రభుత్వ తోడ్పాటును ఆశిస్తూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ వేదికగా జనవరి 10వ తేదీన కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి కొందరు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హజరయ్యారు. వేడుకకు ముఖ్య అతిథిగా హజరైన కేటీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో స్థిరపడిన ప్రజలందరినీ తమ ప్రభుత్వం సమదృష్టితోనే చూస్తుందని ఈ విషయంలో వివక్షతకు తావుండదని హమీ ఇచ్చారు. జంటనగరాలను విశ్వ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దఎత్తున ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఐ-పాస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, కొత్త పరిశ్రమలకు కావలసిన మౌళిక సదుపాయాల కల్పన, అనుమతుల మంజూరు లాంటి ప్రక్రియను ఈ విధానం ద్వారా వేగవంతం చేయడంతో పాటు సరళీకరణ చేస్తున్నట్టు తెలిపారు. క్షత్రియులతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం ఇప్పటిదికాదని కొనియాడారు. క్షత్రియులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణా వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. కలలుగంటున్న బంగారు తెలంగాణా లక్ష్య సాధనకు అన్ని వర్గాల ప్రజలు తోడ్పాటును తీసుకుంటామని చెప్పారు. అ సమానతలకు తావు లేకుండా అందరి సహకారంతో హైదరబాద్‌ను విశ్వ నగరంగా రూపొంది స్తామని తెలిపారు. క్షత్రియుల ఆతిథ్యం, ప్రేమ ఎన్నటికీ మరవలేమని అందుకే ప్రతియేటా సంక్రాంతి పండుగను తాను భీమవరంలో చేసుకోడానికి ఇష్టపడతానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సామాజిక, సేవా రంగాల్లో ముందుండే క్షత్రియులు అదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని ఉద్భోదించారు.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న క్షత్రియుల పురోగతికి ఫెడరేషన్ సేవలను మరింత విస్తృతపరచాలని నిర్ణయించినట్లు అఖిల భారత క్షత్రియ సంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పెన్మెత్స రాఘవరాజు తెలిపారు. రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు నిర్మాణాత్మక సహకారం అందిస్తూ సామాజిక, వ్యాపార రంగాల్లో వివాదరహితమైన పాత్ర నిర్వహించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో జలవిహార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.వి. రామరాజు, సీనియర్ పాత్రికేయులు నడింపల్లి సీతారామరాజు, ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు శ్రీ చిన్నస్వామిరాజు తదితరులు ప్రసంగించారు. అతిథులను క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు శ్రీ భూతిరాజు సత్యనారాయణరాజు (మైనర్) సాదరంగా ఆహ్వానించారు. వేడుకకు వివిధ రంగాలకు చెందిన క్షత్రియ ప్రముఖులు హజరయ్యారు. సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించిన శ్రీ గంగాధర శాస్త్రి తన వాక్పటిమతో సభికులను అలరించారు.

**– పెన్మెత్స శ్రీ హరిరాజు** (జర్నలిస్ట్)

### దాట్ల వారి దాతృత్వం

**క్షత్రియ సేవా సమితి కార్యకలాపాలు మరింత విస్తృత పరిచేందుకు దోహదపడేలా ఇప్పటికే భారీ విరాళాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్న చెరుకుమిల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దాట్ల సత్యనారాయణరాజు మరోమారు తన వితరణను చాటుకున్నారు. క్షత్రియ ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి సంఘీభావంగా తెలంగాణా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 25 లక్షల విరాళాన్ని అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.**





వాదనలో మహాబలమైన సాధనం మౌనం.

# ఖండవల్లి సమితి సేవాతత్పరత



క్షత్రియ సామాజికవర్గ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతో ఖండవల్లి క్షత్రియ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా, ధార్మిక దాతృత్వ కార్యక్రమాలు జిల్లాలో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. గ్రామ స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా తయారయ్యాయి.

ఖండవల్లి కె.ఎస్.ఎస్. ప్రతి సంవత్సరం అంకితభావంతో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను నిర్వహించడం రివాజు. యువతలో దేశభక్తి ప్రేరణకు ఈ కార్యక్రమం దోహదపడుతున్నది. ఇప్పటి వరకు 250 ఆరోగ్య, చికిత్స, పరీక్ష శిబిరాలు నిర్వహించి ప్రశంసలు అందుకున్నది. కొలెస్ట్రాల్, కిడ్నీలు, మధుమేహం, రక్త పరీక్షలు వీటిలో భాగం. నేత్ర చికిత్స శిబిరాలు 250 పైగా నిర్వహించడంతోపాటు 100 కంటి శుక్ల శస్త్ర చికిత్సలు, 25 పైగా నేత్ర శస్త్ర చికిత్సలు జరిపి ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు అందించారు.

ఫిబ్రవరి నెలలో మరొక నేత్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు కె.ఎస్.ఎస్. తెలిపింది. రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించి డేటాబేస్ సిద్ధం చేశారు. అరుదైన రక్తం గ్రూపు (విఇ-బ్లడ్) సేకరించారు. ఇంతేకాక సామాజిక వర్గంలో 30 నిరుపేద కుటుంబాలకు ప్రతి మూడు నెలలకొక పర్యాయం బియ్యం, పప్పులు, నూనె తదితర వంట దినుసులను ఉచితంగా పంపిణీ చేసున్నారు.

గోదావరి పుష్కర సమయం 12 రోజుల్లో యాత్రికులకు, సందర్శకులకు మంచినీరు, టీ, కాఫీ, భోజనం, వైద్య సేవలు ఉచితంగా అందించి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు చెల్లింపులు సహా నిరుపేద కుటుంబాలకు పెళ్ళిళ్ల సమయంలో 20 వేల రూపాయల నగదు సహాయం అందిస్తున్నారు. ఈ సమితి 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. శ్రీయుతులు భూపతిరాజు వి.వి.ఎస్.ఎన్. రాజు, భూపతిరాజు నారాయణరాజు, శ్రీమతి ఇందుకూరి లక్ష్మి ట్రస్ట్ వ్యవస్థాపకులు అశేష సేవలందిస్తున్నారు. శ్రీ భూపతిరాజు చైతన్యరాజు, రవివర్మకు ఖండవల్లి కె.ఎస్.ఎస్. తమ కృతజ్ఞతలు తెలుపుతున్నది. ◆









కొన్ని సందర్భాలలో మాటలే వెండి, మౌనమే బంగారం.

# YOU ARE YOUR MIND – 63



One need not be an extraordinary person to have extraordinary ideas and to do extraordinary deals. When you are ordinary, develop extraordinary attitudes and passion to become an extraordinary person. Then the extraordinary attitudes makes you an extraordinary person.

Mohandas Karamchand Gandhi became Mahatma Gandhi.
A tea-boy became the Prime Minister of India.
A newspaper boy became the President of India.
A shoe-maker's son became the President of the USA.
A petrol-bunk boy became the biggest business boss.
A primary school teacher became the mother of millions.
(And many more)

They were all ordinary, but developed extraordinary qualities to become extraordinary persons.

**They were the persons of:**
Self-confidence
Mental – toughness
Conceptual thinking
Ambition to achieve.

**They got the best out of their time and they got the best out of their lives.**
**Life leadership is time leadership**

**They also knew that**
Vision without action is a daydream.
Action without vision is a nightmare.
Vision + Action = Extraordinary.

A person of great values does not complicate his life. He keeps it simple. He always aligns his life with some great principles. Those principles are the goals of such person. The principles become 'standards' of his life. He lives and breathes them unto his last breath. He is the legend.

**There is no big idea. There is no small idea. But execution makes it big or small.**

**An idea should be spick and span.**

**To become an extraordinary person:**

- Risk more than required.
- Learn more than normal.
- Be mentally strong.
- Show courage.
- Speak your truth.
- Live your values.
- Adore mastery.
- Reject mediocrity.
- Aim to be genius.
- Stay humble.
- Be kinder than expected.
- Deliver more than what is needed
- Exude passion.
- Shatter your limitations..
- Transcend your fears.
- Inspire others by your greatness.
- Dream big but start small.
- Act now, don't stop.
- Change yourself first.
- Change the world.
- Excel, love and lead others
- Be innovative.
- Be simple.

There are several examples to reveal that an ordinary person can become an extraordinary hero during these modern days and during those ancient days.

The Pandavas were forced to spend many years in the forest, in two spells, by the Kauravas. By the time they returned from the forest, they were not strong enough financially, politically. They had no army, not even a place to live. Though several pleas were made, the Kauravas were not in a mood to consider. The war was only the alternative to force the Kauravas to part with the share of kingdom to the Pandavas.

What did help the Pandavas to win the war and kill all the Kauravas, though they were not stronger in many ways? The Pandavas had harnessed their energies for perfection. They never remained imperfect and they felt that their effort would keep them ready for the future battle.

More particularly, Arjuna decided to use the time of the first and second spells of Aranyavasa to prepare for the fight with the Kauravas, instead of spending the time cursing fate.

**Arjuna was always ready to compete with his previous life rather than with others.**

He never compared himself either with Duryodhana or with Karna, but he was always trying to become stronger than his previous life. He was never thinking about the incident that had happened in the part and he never worried about the future results, but he was always acting in the present. He knew very well that his future would be the out-come of his actions in the present. In both the spells of Aranyavasa, he was in full swing of actions, adding life to his life, instead adding age to his life. When his brothers and wife were spending their time in the forest, cursing their fate he traveled North into the Himalayas. There he meditated withholding his senses and breath focusing on Lord Shiva.

Lord Shiva and Ma Parvathi appeared before Arjuna and the divine couple blessed him with the Pasupata, the greatest missile. Arjuna, not only got the Pasupata, but also became a hundred fold stronger and more brilliant than before because of the divine touch.

Arjuna also helped Indra, the king of the Devas by killing Kalakeya, an Asura. Indra also gifted many weapons, which Arjuna could use them in the Mahabharata battle.

That was the reason, Arjuna became powerful and successful.

Use your time, every day, every minute for a purpose, and start as an ordinary man and grow into an extraordinary person.

**M.N.Raju,** Chairman
MNR Educational Trust, **Email:mnr@mnrindia.org**



*Never ruin an apology with an excuse.*

## SUBJECTIVE JUDGMENT, OBJECTIVE CHARACTER



D.V. Raju

When we meet people, how do we decide whether we want to associate with them in future? What kind of relationship do we want to have with them? How do we decide whether we like or dislike their character? The answer comes naturally. A first impression based on our instinct.

Dogs, it is well known, are masters of this art, but we are not. How then, I wonder, do we base the most important decisions in our life on a tentative process? It is possible that our instinct is accurate. Yet, we are skeptical of its reliability. Instinct leads to an assumption of certain personality traits in the other. Premature judgments blend into biases, which reinforce our initial appraisal.

Premature judgment is therefore an error. Through this logical analysis of the mind's processes, it is established that instinct is irrational. What we need to develop is a dependable intuition, which unlike instinct is based on knowledge, experience and logic.

The solution probably lies in the development of an objective, personalized scale for the measurement of character. Personalized in the preceding sentence unfortunately reduces the scale's applicability to oneself only; but with 'objective' being the encouragement, the discussion continues:

The three broad windows into character are actions, words and, most significantly, thoughts. Our actions reflect our personality. We often tailor our behavior to the exigencies of situations. We also try to fashion images and impressions of and for ourselves. This results in an inaccurate perception.

Handshakes and 'walks' are examples of frequently customized actions. They are, consequently, useless as mirrors of personality. Clothes, hand movements, postures and eye direction are candid indicators. What we make of our observations depends on what we are looking for - strength of eye contact, attire or posture.

Moving on to the second criterion: Here, we are in a quandary; a judgment on words depends on the topic selected and how it is introduced. How we introduce the topic and our personal likes and dislikes, reflects on our perception of ourselves. The selection of a dreary, damper like the weather spells indistinctiveness and lack of imagination. The highest scoring topic is one related to the reason for the conversation itself.

Now, we move on to thought, the third category, since the word comes with so much meaning attached. To gauge thought is an art. It is the essence of this judgment scale of character. There are certain prerequisites for an accurate interpretation of thought.

**First,** we must learn to 'feel' our thoughts rather than 'think' them. Thinking our thoughts make us actually construct them consciously. Feeling gives our thoughts a naturalness and spontaneity. In essence, we must let our mind flood with thoughts from without; not construct them within.

**Second,** we must learn to empathize. Understanding and compassion stand for objective judgment. A feeling encompasses all the emotions generated at that time. Words can mislead but it seems that feelings never quite fail. That is why identifying a feeling is essential. We cannot declare thoughts to be objective. Thoughts are subjective but can be interpreted objectively, and this is possible through the mastery of these two directives.

While applying this technique, we find a residual hope. To meet the perfect person, is and shall always remain due. The person we hope to meet, is someone who is not 'mentally immune' to a stranger's feeling — his pain, agony and loss. It is easy for us to care only for people we are close to - our loved and known ones. Our heart has yet to look beyond. ◆

## రాయపూర్ లో 13,14 తేదీల్లో క్షత్రియ వార్షిక సమ్మేళన్

దేశవ్యాప్తంగా క్షత్రియ ప్రముఖులు ఈ నెలలో జరుగనున్న 9వ వార్షిక సమ్మేళన్‌కు సమాయత్తమవుతున్నారు. గత సంవత్సరం బెంగళూరులో జరిగిన సమ్మేళన్ నిర్ణయం మేరకు ఫిబ్రవరి 13,14 తేదీల్లో చత్తీస్‌ఘర్, రాయపూర్‌లో క్షత్రియ వార్షిక సమ్మేళన్ జరుపుతున్నట్లు ఎ.ఐ.కె.ఎఫ్. చైర్మన్ శ్రీ పి. రాఘవరాజు తెలిపారు.

పండిట్ రవిశంకర్ శుక్లా విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఫిబ్రవరి 13 సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే సమ్మేళన్‌కు చత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి డాక్టర్ రామన్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. విశిష్ఠ అతిథులుగా ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ దిగ్విజయ్ సింగ్, రాజ్యసభ సభ్యుడు శ్రీ రన్‌విజయ్‌ప్రతాప్ సింగ్ జుదియో, చత్తీస్‌ఘర్ శాసనసభలో ప్రతిపక్ష నేత శ్రీ భిసింగ్ దేవ్ పాల్గొంటున్నారు. రెండు రోజులపాటు జరిగే సమ్మేళన్‌లో దేశ్యవ్యాప్తంగా క్షత్రియ రాజ్‌పుట్ సంఘాలు, సమితులు సంస్థల ప్రతినిధులు, ఎ.ఐ.కె.ఎఫ్. కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని, ఎ.ఐ.కె.ఎఫ్. ప్రధాన కార్యదర్శి లెఫ్టినెంట్ వినయ్‌సింగ్ బదోరియా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు శ్రీ రాఘవరాజు వెల్లడించారు. ఇప్పటి వరకు ఫెడరేషన్ అమలు చేస్తున్న వివిధ సేవా సంక్షేమ కార్యక్రమాలు సమీక్షించుకుని, భవిష్యత్‌లో చేపట్టవలసిన కార్యకలాపాలను సమ్మేళన్ నిర్ధారిస్తుందన్నారు. దేశ, విదేశాల్లో ఉన్న క్షత్రియ, రాజ్‌పుట్ వర్గాలను ఒకేతాటిపైకి తెచ్చి ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసే కార్యక్రమాల రూపకల్పనపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. సమ్మేళన్ నిర్వహణకు రాయ్‌పూర్‌లో చురుకుగా సన్నాహాలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ◆



When your work speaks for itself, don't interrupt.

# ఖండవల్లి కె.ఎస్.ఎస్. సంక్రాంతి సంబరాలు



ఎఫ్ కె.ఎస్.ఎస్. కు రూ. లక్ష విరాళం

ఖండవల్లి క్షత్రియ సేవా సమితి భోగి పండుగ రోజున సంక్రాంతి సంబరాలను ఆత్మీయ సమావేశంగా వైభవోపేతంగా జరుపుకున్నది. ముఖ్య అతిథులుగా ఎఫ్.కె.ఎస్.ఎస్. చైర్మన్ శ్రీ రమేష్ దాట్ల, జనరల్ సెక్రటరి శ్రీ పేరిచర్ల నాగరాజు, హెచ్.ఇ.ఎస్. ఇన్‌ఫ్రా చైర్మన్ శ్రీ ఎం. కేశవరాజు, శ్రీభూపతిరాజు వరహ నరసింహరాజు హాజరు కాగా ఖండవల్లి సమితి వారిని ఘనంగా సత్కరించింది. శ్రీ రమేష్ దాట్ల మాట్లాడుతూ క్షత్రియ యువత చేస్తున్న సేవలు అభినందనీయమని, ఈ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి మార్గ దర్శకమని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఖండవల్లి కె.ఎస్.ఎస్. తరఫున ఎఫ్.కె.ఎస్.ఎస్.కు లక్ష రూపాయల విరాళం చెక్కును శ్రీ రమేష్ దాట్ల కు అందజేసి పలువురి అభినందనలు అందుకున్నారు. క్షత్రియ యువతకు అనుక్షణం అండదండగా నిలుస్తున్న శ్రీ భూపతిరాజు వి.వి.ఎస్.ఎన్. రాజు ను ఘనంగా సన్మానించారు. శ్రీ భూపతిరాజు వరహ నరసింహరాజు, పలువురు గ్రామ పెద్దలు, క్షత్రియ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ◆



# పూలపల్లిలో మహిళా కబడ్డి పోటీలు

పాలకొల్లు సమీపన పూలపల్లిలో శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరాజు మెమోరియల్ రాష్ట్ర స్థాయి ఆహ్వాన మహిళ కబడ్డి పోటీలు 2016, జనవరి 11,12,13 తేదీలలో వైభవంగా జరిగాయి. సభా కార్యక్రమానికి అధ్యక్షులుగా శ్రీ గోకరాజు గంగరాజు (పార్లమెంటు సభ్యులు) నర్సాపురం అధ్యక్షతవహించారు.



ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మదాయ శాఖామాత్యులు శ్రీ పైడికొండల మాణిక్యాలరావు కబడ్డి కోర్టు ప్రారంభించారు. శ్రీమతి గుడిసె కళావతి (సర్పంచ్ పూలపల్లి) జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా పాలకొల్లు మాజీ శాసనసభ్యులు శ్రీయుతులు సి.హెచ్. సత్యనారాయణ మూర్తి, అల్లు వెంకట సత్యనారాయణ, నర్సాపురం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ చేగొండి వెంకట హరిరామజోగయ్య ఆలిండియా క్రికెట్ సెలక్షన్ కమిటీ మెంబర్ ఎం.ఎస్. కె. ప్రసాదు, సి.హెచ్. వెంకటపతిరాజు వైజాగ్, ఉపాధ్యక్షులు (సౌత్ ఇండియా క్షత్రియ పరిషత్) పాల్గొన్నారు. ఆలిండియా మహిళ కబడ్డి క్రీడకారిణులు పాల్గొని పోటీలను ఘనంగా నిర్వహించారు. పోటీలను తిలకించడానికి సుమారు 3 వేల మంది పాల్గొన్నారు.

ఈ పోటీల సందర్భంగా ఆయా విభాగాలలో రిటైర్డు వ్యాయామ ఉపాధ్యయులు శ్రీ పెన్మెత్స బుద్దరాజు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీ కె.వి.యల్. నరశింహరాజు, ప్రముఖ కవి, రచయిత, వ్యాఖ్యాత శ్రీ వి.వి.యస్.యన్ ను (బి.యస్.యన్.యల్) మంత్రి, పార్లమెంట్ సభ్యులు సత్కరించారు. ఈ పోటీల నిర్వహణకు చెరుకురి సత్యవర్మ (పండురాజు) మాజీ ఎ.యం.సి చైర్మెన్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ◆







తప్పు త్రోవలో ముందుకు పరుగెత్తుట కంటే, మంచిదారిలో వెనక్కి నడవడమే ఉత్తమం.

# భారతదేశ నదులకు వైభవం



ప్రపంచ విఖ్యాతి గాంచిన గంగ, యమున, బ్రహ్మపుత్ర, నర్మద, తపతి, ఇండస్, గోదావరి, కృష్ణ, మహానది, వంశదార, పెన్నా మరియు కావేరి పవిత్రనదులు అటు ఉత్తరాది హిమాలయము నుండి దక్షిణాది కన్యాకుమారి వరకు భారతదేశంలో ప్రవహిస్తూ మన నేల తల్లిని పునీతం చేయడం ఈదేశ అదృష్టం. గంగ, యమునా హిమాలయాలలో ఉద్భవించి జీవనదులుగా ప్రసిద్ధిగాంచి, భారతీయులకు కుంభ మేళాలో స్నానమాచరించి పునీతులగుట దోహదము చేయుట మనందరి పూర్వజన్మ సుకృతం. ఈ నదుల కుప్త చరిత్ర మననం చేసుకొనుట అందరి కర్తవ్యం.

ఇండస్ నంది మానస సరోవరంలో పుట్టి జమ్మూ కాశ్మీర్ మరియు పంజాబ్‌లో లోయలగుండా ప్రవహిస్తూ పాకిస్తాన్‌ను పునీతం చేస్తూ 2897 కి.మీ. ప్రవహించి కరాచివద్ద అరేబియా సముద్రంలో విలీనం అవుతోంది. జీలం, చీనాబ్, బీస్, సట్లెజ్ చిన్న నదులు ఇండస్ నది యొక్క ఉపనదులు. ఇండస్ నది జీవనదిగా సంవత్సరమంతా ప్రవహించి లక్షలాది హెక్టార్లు భూమి సాగుతో పాటు వేలాది మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగి దేశానికి అత్యంత ఉపకారిగా ఉన్నది.

బ్రహ్మపుత్ర నది మిగిలిన ఉత్తరాది నదులతో పోలిస్తే ఎక్కువ ఉగ్ర స్వరూపము చూపిస్తూ వరదలకు నిలయమగుట వలన దీనికి కోపిష్టినదిగా నానుడి. ఇది కూడా మానస సరోవరంలో ఉద్భవించి చైనా మీదుగా ఉత్తర భారత దేశంలో అరుణాచల ప్రదేశ్‌లో ప్రవేశిస్తూ వేలాది మెగావాట్ల విద్యుత్‌తో చైనాదేశానికి ప్రయోజనకారి. కాని బ్రహ్మపుత్ర నది వలన అస్సాం రాష్ట్రం తరచు వరదలకు గురి అవుతున్నందున కేంద్ర ప్రభుత్వం నష్ట నివారణ నిమిత్తము బ్రహ్మపుత్ర బోర్డును ఏర్పరచి అభివృద్ధి పనులు వేలాది కోట్ల రూపాయలతో కొనసాగిస్తున్నది.

ఇక గంగానది పవిత్రత, ప్రయోజనకారి గురించి తెలియని భారతీయులు ఉండరంటే అతిశయోక్తిగాదు. ఉత్తరాఖండ్‌లోని గార్వాల్ హిమాలయాలలో 4100 మీటర్ల ఎత్తులో గంగోత్రి వద్ద జన్మించిన ఈ నది ప్రవాహ దారిలో మందాకిని. అలకానంద ఉపనదులను ప్రాగవద్ద అక్కున చేర్చుకొని 2525 కి॥మీ॥ ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు మీదుగా బంగాళాఖాంతంలో కలుస్తున్న గొప్పనది. యమున, జమున, గోమతి, కోసి, దామోదర నదులు గంగానది ఉపనదులు. అలహాబాద్‌లో త్రివేణి సంగమం పవిత్రతకు మారు పేరు మరియు కుంభమేళాలో చరిత్రలో చిరస్థాయిగా నిలిచి దేశాభివృద్ధికి హరిత విప్లవంతో పాటు, విద్యుత్ ఉద్పాదన కలిగి వెన్నుముకగా ఉన్నది. ఈ నది ఒడ్డున ఉన్న రిషికేష్, హరిద్వార, కాశీపట్టణాలు పవిత్ర స్నానఘట్టాలుగా ప్రసిద్ధికెక్కాయి. భారత ప్రభుత్వము, ఉత్తరగంగా నదిని దక్షిణ కావేరికి అనుసంధానించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారము చుట్టింది. అదే జరిగితే ఉత్తర, దక్షిణ భారత దేశాలు సస్యశ్యామలమై ప్రపంచస్థాయిలో మిక్కిలి అభివృద్ధి చెందిన దేశాలుగా వర్థిలుననుటలో సందేహము లేదు.

నర్మదా నది మధ్యప్రదేశ్‌లోని సాత్పురా కొండల గుండా 320 కి॥మీ॥ ప్రవహిస్తూ నర్మదా లోయగుండా గుజరాత్ రాష్ట్రంలో పయనిస్తూ గల్ఫ్ ఆఫ్ కామ్‌బే ద్ద అరేబియన సముద్రంలో మిలితమవుతున్నది. సర్థార్ నర్మదా డామ్ ఈనదిపై నిర్మింపబడుతూ గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల దాహార్తి, సాగునీటి పారుదల మరియు విద్యుత్ ఉత్పత్తి వంపకాల నిష్పత్తిలో ప్రయోజనకారియై ఆ మూడు రాష్ట్రాల శీఘ్ర అభివృద్ధి, అభ్యున్నతికి కారణ భూతి.

దక్షిణాది నదులైన గోదావరి, కృష్ణా, మహానది, వంశధార, పెన్న, కావేరి మొదలైన ఉత్తరాది నదుల వలె జీవన నదులు కావు. కేవలం సంవత్సరములో 6-8 నెలలు ప్రవహిస్తున్నప్పటికి ఆంధ్రప్రదేశ్, ఒరిసా, తెలంగాణా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి దోహదమై ప్రజల నాగరికి, సాంస్కృతిక, ఆర్థిక, అక్షరాస్యతల పురోవృద్ధిలో కీలక పాత్ర వహించాయి.

గోదావరి నది నాసికా త్రియంబకం (మహారాష్ట్ర)లో పుట్టి తెలంగాణా, చత్తీస్ఘర్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్‌ల గుండా 1450 కి॥మీ॥ ప్రవహించి బంగాళాఖాతంలో సర్ ధవళేశ్వరం ఆర్థర్‌కాటన్ బ్యారేజి దిగువ కలుస్తున్నది. ప్రాణహిత, మంజీరా, ఇంద్రావతి, సీలేరు, శబరి, ఉపనదులు గోదావరి నదిలో ఐక్యమై నీటిపారుదల, త్రాగునీటి అవసరాలకు సరిపడు నీటిని గోదావరి నదీ ప్రవాహము ద్వారా పొందు పరుస్తున్నాయి. గోదావరి నది ఒడ్డునున్న నాసిక్, బాసర, భద్రాచలం, రాజమండ్రి, నర్సాపూర్ పట్టణాలు ఆధ్యాత్మికంగానే కాక వ్యాపారపరంగా, అభివృద్ధిపరంగా, ప్రజల మెరుగైన జీవన విధానము ప్రసాదించుటలో కీలక పాత్ర వహించిందనుటలో సందేహము లేదు. గోదావరి నది నీటి లభ్యతను పూర్తిగా వినియోగించుకొను నిమిత్తము పలు బ్యారేజీలు, మరియు పోలవరం డామ్‌లు నిర్మాణములో ఉన్నాయి.

కృష్ణానది కూడా మహారాష్ట్రలోని మహాభలేశ్వర్‌లో పుట్టి కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మీదుగా సుమారు 1400 కి॥మీ॥ ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నది. ఈ నదిపై ప్రసిద్ధమైన ఆలమట్టి, నారాయణ పూరం, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల మరియు విజయవాడ వద్ద ప్రకాశము బ్యారేజి ప్రాజెక్టులు నిర్మితమై లక్షలాది హెక్టార్లు సాగునీరు, విద్యుత్ సరఫరాతోబాటు, దాహార్తిని తీరుస్తూ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పథంలో సాగటానికి కారణభూతమైన నది కృష్ణానది. కోయిన, తుంగభద్ర, భీమా, మాలప్రభ, దిండి, మూసి, మునియేరు మొదలైన చిన్న నదులు కృష్ణా యొక్క ఉపనదులుగా దీనిలో కలుస్తూ నీటిలభ్యతను సాఫల్యం చేసినవి. గోదావరిలా కాక కృష్ణానదిపై నీటి లభ్యతకు సరిపడు ప్రాజెక్టులు నిర్మించి ఉండుటవలన కొత్త ప్రాజెక్టుల నిర్మాణము సాధ్యం కాదు.

ఒరిస్సాలోని మహానది, కర్ణాటక, తమిళనాడులో ప్రవహిస్తున్న కావేరి నదులు. మహానది డెల్టా, కావేరి డెల్టాలలో లక్షలాది హెక్టార్లు సస్యశ్యామలం చేసాయి. భారతదేశం యావత్తు ఎదురు చూసే గంగా కావేరి నదుల అనుసంధానము ప్రక్రియ జరిగితే అటు వరదల నివారణతో పాటు, దుర్భిక్ష పరిస్థితులు సమసి ఉత్తర దక్షిణ భారత దేశం సుభిక్షమయి ఆర్థికంగా, సామాజికంగా ఆధ్యాత్మికంగా, వ్యాపారాపరంగా, అక్షరాస్యతపరంగా, ఉన్నతన జీవనశైలితో వేగవంతంగా అభివృద్ధి చెంది ప్రపంచ స్థాయి ఇతర అభివృద్ధిగాంచిన దేశాలతో సమానంగా నిలుస్తుంది. నదులు సంకలనము, ప్రవాహము, నీటి లభ్యత భారతదేశానికి వరమైతే. తద్వార లభించిన ఆధ్యాత్మిక ఆహారోత్పత్తి దేశ ప్రజానికి అదృష్టం మరియు నిరంతర వృద్ధికి మనమందరం నడుం బిగిద్దాము.


**డా॥ ఐ. సత్యనారాయణరాజు.**

కౌన్సిల్ మెంబరు. ఐఇఐ. హైదరాబాద్

# ఆత్మ విశ్వాసం

**ఆ**త్మవిశ్వాసం పెరగాలంటే ముందుగా ఎవరికి వాళ్ళు వాళ్ళని విశ్వసించాలి. ఆత్మ విశ్వాసం పెరగాలంటే అందుకు అనేక బలాలు దోహదం చెయ్యాలి. ముందుగా ఆలోచనా జ్ఞానం పెంపొందాలి. స్వతంత్రంగా ఆలోచించడం అలవరుచుకోవాలి. మిమ్మిల్ని గురించి మీరు బాగా తెలుగుకోండి. మీ సంపదలను లెక్కవేయండి. మీ ఇల్లు, మీ కుటుంబం, స్నేహితులు, మీ సక్రమ ఆలోచనలు, భగవంతునిపై మీకున్న విశ్వాసం మొదలైన వాటిని మీ సంపదలుగా గుర్తించండి. అవి మీ పాలిట శాశ్విత స్థిరాస్థులు. సానుకూల ధోరణి అవసరం. నేను మంచివాణ్ణి/దాన్ని, కల్లాకపటం తెలీని వాణ్ణి/దాన్ని, కష్టపడి పనిచేస్తాను. అనుకుంటే అలాగే తయారవుతారు. నాకు ఎలాంటి తెలివితేటలు లేవు, నేను జీవితంలో ఏమీ చేయలేను, సాధించలేను అనుకుంటే అలాగే తయారవుతారు. మీరు కోరుకున్న దాన్ని సాధించగల సామర్థ్యం మీలో ఉందన్న నమ్మకాన్ని కలిగివుండాలి. "నేను చేయగలను" అన్న ఆత్మవిశ్వాసం మీకు అద్భుతాలను సాధించిపెట్టగలదు.



సరైన ఆలోచనను కలిగివుండండి. మీ మనసులోనే స్వర్గం, నరకం ఉన్నాయన్న సంగతి గుర్తుంచుకోండి. ఎప్పుడూ సంఘటనల సరైన పార్శ్వం వైపును మాత్రమే చూడండి. మీ చుట్టూ వున్న ప్రపంచం మీ అవసరాలకూ లేదా మీ కలలు పండేందుకూ మీతో ఏమాత్రం సహకరించదు. మీరుగా అన్నీ చేయాల్సివుంటుంది. మీ గౌరవాన్ని పోషించుకుంటూ రండి. మీరు మిమ్మల్ని ఏ దృష్టితో చూస్తారో ప్రపంచం కూడా మిమ్మల్ని ఆ దృష్టితోనే చూస్తుంది. మీ గౌరవాన్ని ఎల్లప్పుడూ మంచిగానే ఆలోచించండి. ఇతరులతో పోల్చి చూసుకోండి. అంతే కాదు మీరు తక్కువవారు అన్న న్యూనతా భావాన్ని మీలో రాకుండా చూసుకోండి. మీరు ఏమిగా ఉన్నారో అలాగే ఉంటారు. మీరు మీరే. మీకంటే బాగా చేస్తున్న వ్యక్తిని చూసినప్పుడు ఆ వ్యక్తిని పొగడండి. అసూయ అన్నది సరికాని భావోద్వేగం. ఇది మానసిక శాంతిని భంగపరచగలదు. ఇతరులను గురించి మీలో ఉన్న వక్రమైన ఆలోచనలు మీ ముఖంలోనూ, కండ్లలోనూ స్పష్టంగా కనిపిస్తాయి.

ఒక లక్ష్యాన్ని ఎన్నుకోండి. జీవితంలో ఎటుపోతున్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఒక లక్ష్యాన్ని లేదా గమ్యాన్ని ఎన్నుకొని దాన్ని చేరడానికి కష్టపడి పనిచేయండి. మీ భావాలను చక్కగా వ్యక్తం చేయ గల భాషను ఎన్నుకొని అందులో నిపుణత్వాన్ని సాధించండి. మరింతగా కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారా భాషాభివృద్ధిలో మంచి ప్రగతిని సాధిస్తారు. విద్యాపరిధిని విస్తృతం చేసుకోవడం వల్ల విషయం ఏమైనాసరే దానిపై మాట్లాడగల ఆత్మవిశ్వాసం మీలో కలుగుతుంది. మంచిగా కనబడండి. మంచి భావాలను కలిగివుండండి. నిజాయితీతో మిమ్మల్ని మీరు అద్దంలో చూసుకోండి. ఎలాంటి గర్వం లేకుండా మీలో మీరు తొంగి చూసుకోండి. మీ ఉద్యోగం, మీ కుటుంబాన్ని గురించి మాత్రం ఆలోచించడం కాకుండా మీ జీవితానికి కొత్త అర్ధాన్ని, కొత్త ఉద్దేశాన్ని కనుగొనండి. బీద వారికి సహాయం చేయడంలో మనసును లగ్నం చేసుకోండి. అభిరుచి శాంతిని, సమతుల్యాన్ని ప్రసాదించి మనోబలాన్ని పెంపొందిస్తుంది. సమయ నిర్వహణ విషయంలో జాగ్రత్త అవసరం. ఎల్లప్పుడూ చిరునవ్వు చిందిస్తూ ఉండండి. చిరునవ్వుకు మించిన అందాన్ని పెంచే విలువైన ఆభరణం మరోటి లేదు. ధీమాగా ఉండండి. మీలో దూసుకుపోయే గుణం ఉండకపోవచ్చు, కానీ ధీమాగా నొక్కిచెప్పగల గుణం ఉండాలి. ఆధ్యాత్మిక శక్తిని అర్ధించండి. దారిచూపమని భగవంతుణ్ణి కోరండి. అంతేకానీ దయచూపమని, అనుగ్రహింపమని మాత్రం ప్రార్ధన చేయకండి. చేసే పనిపట్ల ఇష్టం, వృత్తిలో నిబద్ధత, ఆత్మ సంతృప్తి, సమయపాలన, మంచి వ్యక్తిత్వం సొంతం చేసుకోవాలి. అనవసర వాదనలు మనుషులను దూరం చేస్తే, పరస్పర చర్చలు సఖ్యతను చేకూరుస్తాయని గుర్తించాలి. సజ్జన సాంగత్యం, ఉత్తమ సాహిత్యం, స్వాధ్యాయం, స్నేహతత్వం లాంటి అంశాలు పాజిటివ్ థింకింగ్‌కు తోడ్పడతాయి. నిత్యం మనం ఎదుర్కొనే సమస్యలకు, శరీరాన్ని పట్టి పీడించే రుగ్మతలకు ప్రతికూల ఆలోచనలు, ఉద్వేగ లోపాలే కారణం. మానసిక అశాంతి, చిత్తచాపల్యం అరాచక ప్రవర్తన మనుషులను మనసులను రోగగ్రస్తం చేస్తాయి. ఉత్తమ ప్రవర్తన సానుకూల దృక్పథం వ్యక్తులకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఈ వాస్తవాన్ని ప్రతివారు గుర్తించి నియమబద్ధ జీవన శైలి అలవర్చుకోవాలి. ◆





*ఎలా నిరీక్షించాలో తెలియడం విజయానికి నాంది.*

# యుద్ధతంత్రాలలో సిద్ధహస్తుడు ఛత్రపతి శివాజి

**భా**రతదేశంలో పరంపరాగతంగా వస్తున్న అనేక శక్తివంతమైన సామ్రాజ్యాలను కూలగొట్టి, భారతదేశాన్ని ఇస్లాం దేశంగా మార్చాలని కంకణం కట్టుకొని మరీ ప్రయత్నంచిన మొగలుల దౌష్ట్య పాలననుంచీ హిందూ ధర్మ రక్షణకు, ఈ దేశాన్ని హిందూదేశంగా మిగిల్చేందుకు అవిశ్రాంత పోరాటం చేసినవాడు ఛత్రపతి శివాజి. శివాజి దండయాత్రలు, దుర్గాల ముట్టడి, శత్రు శిబిరాల్లో పరాక్రమ ప్రదర్శన లాంటి వీరోచిత కృత్యాలన్నీ జనం నోళ్ళల్లో కథలు, గాథలుగా అల్లుకుపోయాయి.



శివాజీ క్రీ.శ. ఫిబ్రవరి 19, 1627వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహాజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది. తల్లి జిజియాబాయి అతనికి జన్మ భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలిగేట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింపచేసింది. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు. సకల విద్యలు తెలుసుకున్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు.

'రాయఘడ్' రాజధానిగా ఆయన స్థాపించిన సామ్రాజ్యంలో ఎన్నో సంస్కరణలు కార్యరూపం ధరించాయి. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం, వాళ్ళని పెత్తందారుల ఆగడాల నుంచి బయటపడెయ్యడం కోసం ఆయన ఎన్నో ఘనకార్యాలు నిర్వహించాడు. సైన్యాన్ని, నావికదళాన్ని నిర్మించాడు. దుర్గాలని పటిష్ట పరిచాడు. అక్షరాస్యత వ్యాప్తికి నడుంకట్టాడు. పరిపాలనా భాష సంస్కరించాడు. రాజ వ్యవహారం కోశం అనే నిఘంటువును తయారు చేయించాడు. శిక్షాస్మృతి సమన్యాయంతో అమలుచేశాడు. మొత్తం మీద "ప్రజల మనిషి" అని ప్రజల మన్నన పొందాడు. శివాజికి ముస్లింమత విద్వేషం యేమాత్రం లేదు. ఔరంగజేబ్‌తో పోరాడినా తన కొలువులో, సైన్యంలో ముస్లింలని యే శంకలూ లేకుండా నియమించాడు. ఆయన విశాల దృక్పథం, ఏ ఒక్క మతానికి సంకుచితం కాకుండా ఆయన్ని మహనీయుణ్ణి చేసింది.

మహారాష్ట్ర, మధ్యభారత్ ప్రాంతాలలో ఒక ప్రక్క సమర్థ రామదాసస్వామి, మరోప్రక్క ఛత్రపతి శివాజి చేసిన కృషి ఫలితంగా ఈ దేశం ప్రాచీనమైన హిందూ సంస్కృతి గల దేశంగా తనను తాను నిలద్రొక్కుకోగలిగింది. ఛత్రపతి శివాజి తన సైనికుల ముందు ఒక స్పష్టమైన లక్ష్యం ఉంచాడు. ఆ లక్ష్యసాధనకు విశేష కృషి చేసాడు. 'హైందవీ స్వరాజ్'ను సాధించడమే శివాజి లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం వేలమంది సుశిక్షిత సైనికులను నిర్మాణం చేసుకొన్నాడు. దానికోసం స్వదేశీ రాజులతో యుద్ధ చేయవలసి వచ్చినా కూడా వెనుకాడలేదు. తన సైనికులలో కూడా క్రమశిక్షణా రాహిత్యాన్ని అంగీకరించక పోగా కఠినంగా శిక్షించేవాడు.

శివాజి సైనికులలో రాజభక్తి కంటే 'హైందవీ స్వరాజ్' సాధించే సంకల్పం ఎక్కువగా కనబడేది. దాని కారణంగానే శివాజి అద్భుత విజయాలు సాధించాడు. శివాజి సాగించిన పోరాటం అద్భుతం. ఒక ప్రక్క బహ్మనీ సుల్తాన్‌లు, రెండవ ప్రక్క మొగలులు ఇరువురితో పోరాటం సాగింది. శివాజి సామ్రాజ్యాన్ని నాశనం చేయటానికి శివాజి చనిపోయిన తరువాత కూడా ప్రయత్నాలు కొనసాగాయి. ఔరంగజేబు 25 సంవత్సరాల పాటు ఢిల్లీని వదలి వచ్చి మహారాష్ట్రలో తిష్ట వేసి శివాజి సైనికులతో పోరాటం చేసాడు. చివరకు శివాజి సైన్యం ధాటికి తట్టుకోలేక వెన్ను చూపి పారిపోయాడు. ఇదంతా మొగలులపై శివాజి సాగించిన ధర్మయుద్ధం. ఎటువంటి శత్రువుతో ఎట్లా వ్యవహరించాలో కూడా శివాజి నేర్పించాడు.

సమాజంలో స్వాభిమానం జాగృతం చేసినవాడు శివాజి. వందల సంవత్సరాలుగా ఇస్లాం ఆక్రమణలో ఉన్న భారతదేశంలో ఎవరూ సామ్రాట్‌గా పట్టాభిషేకం చేసుకోలేదు. శివాజి సామ్రాట్‌గా పట్టాభిషేకం చేసుకొన్నాడు. శివాజి 1674 సంవత్సరం జూన్ 6వ తేదీన జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి గురువారం నాడు పట్టాభిషేకం అత్యంత వైభవంగా, ఘనంగా కన్నుల పండువలా జరిగింది. అప్పుడప్పుడే భారత్‌లో ప్రవేశిస్తున్న ఐరోపా దేశాల వారిపై ఒక కన్ను వేసి ఉంచవలసిన అవసరం ఏర్పడింది. వారి ఆగడాలను అరికట్టడంలో కూడా శివాజి విజయం సాధించాడు. అష్ట ప్రధానులతో చక్కటి ధర్మబద్ధ పాలనను ప్రజలకు అందించాడు.

యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్టమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు. సుదీర్ఘ యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు. పసివారికి సహాయం చేసాడు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్ప రాజుగా చేసాయి.

మతసామరస్యానికి ఆయన ప్రతీక. శివాజీ భావానిదేవి భక్తుడు. శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు. కేవలం గుళ్ళు

(మిగతా 14వ పేజీలో)



*కష్టాలు బలహీనుని పడగొడతాయి బలవంతుడిని అభివృద్ధి చేస్తాయి.*

# ఛత్రపతి శివాజి

(13వ పేజీ తరువాయి)

మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడొంతులు ముస్లిములు. ఎందరో ముస్లిములు ఉన్నత పదవులు నిర్వహించారు. హైదర్ ఆలీ ఆయుధాల విభాగానికి, ఇబ్రహీం ఖాన్ నావికాదళానికి, సిద్ది ఇబ్రహీం మందుగుండు విభాగానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. శివాజీకి సర్వ సైన్యాధ్యక్షులు దౌలత్ ఖాన్, సిద్ధిక్ అనే ఇద్దరు ముస్లింలు! శివాజీ అంగ రక్షకులలో అతిముఖ్యుడూ, ఆగ్రా నుంచి శివాజీ తప్పించుకోటానికి సహాయపడిన వ్యక్తి మదానీ మెహ్తర్ కూడా ముస్లిమే!

భారతదేశ స్వాతంత్ర్య పోరాట కాలంలో తిలక్ మహాశయుడు శివాజి జయంతి ఉత్సవాలను నిర్వహించి ప్రజలను జాగృతపరిచాడు. శివాజి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ వాళ్ళు విధించిన 'గృహ నిర్భంధం' నుండి బయటపడి జన్మని చేని ఒక ప్రక్క రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతూ ఉంటే మరోప్రక్క జపాన్ కేంద్రంగా ఆరత స్వాతంత్ర్యం కోసం ప్రయత్నాలు ప్రారంభించి ఆంగ్లేయులపై యుద్ధం సాగించాడు. ఇలా శివాజి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు. అమెరికాతో జరిగిన యుద్ధంలో తమకు విజయం లభించటానికి స్ఫూర్తి శివాజి జీవితమే అని వియత్నాం చెప్పుకొన్నది.

శివాజి హిందూ సమాజం, హిందూ ధర్మ రక్షణ కొరకు సాగించిన పోరాటం ఈ దేశంలో బ్రిటిష్ వాళ్ల రాజ్యం సాగుతున్న కాలంలో ఎక్కువగా కొనసాగలేదు. బ్రిటిష్ వాళ్లు ఈ దేశ చరిత్రను, ఈ దేశ ఆదర్శాలను నాశనం చేసే ప్రయత్నం చేసారు. ఈ దేశంలో పాశ్చాత్య ప్రజాస్వామ్యం ఏర్పాటు చేసి కొనసాగించారు. అందులో సెక్యులరిజం కూడా వచ్చింది. హిందుత్వం భారత జాతీయతగా నిర్మాణం కాకుండా కుట్రపన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా అదే కొనసాగుతూ వచ్చింది. హిందుత్వం అంటే మతతత్వం అని, మెజార్టీ ప్రజల మతతత్వం మైనార్టీల కంటే ప్రమాదకరమని నూరిపోశారు. ఇదే పాఠాన్ని ఇక్కడి రాజకీయ పక్షాలు ఒంటబట్టించుకొన్నాయి. అందుకే సెక్యులరిజం సంరక్షణకు తాము కట్టిబద్ధులుగా ఉన్నామని ఎన్నికలప్పుడు పదేపదే ప్రకటించుకొంటు ఉంటాయి. ఇటువంటి పరిస్థితిలో మార్పు తీసుకొచ్చి, హిందూ సమాజాన్ని జాగృతం చేసేందుకు దేశంలో అనేక దేశభక్తి సంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయి. ◆

# వంటింటి రుచులు - రకరకాల పచ్చళ్ళు

తెలుగువారు అసలే భోజనప్రియులు నవకాయ పిండి వంటలు షడ్రుచుల దప్పళాలు పాయస పరమాన్నాలు ఎన్నున్నా.. నాలుకకు చుర్రుమనే కారం లేకపోతే ముద్దదిగదు. అందుకే తెలుగు ఇళ్ళల్లో ఉన్న పచ్చళ్ళు ఎక్కడ మనకు కనపడవు, అటువంటి వాటిలో కొన్నింటిని రుచి చూద్దాం...

## ముల్లంగి పచ్చడి

ముల్లంగి డయాబెటిక్ వారికి మంచిది. కిడ్నీ వ్యాధులు ఉన్న వారికి ముల్లంగి చాలా మేలు చేస్తుందని చెబుతారు. కానీ దానికి ఉన్న ఘాటైన వాసన వలన అందరు దీనిని ఇష్టపడరు. కొంతమంది ఇది లేనిదే సాంబార్ పెట్టరు. ముల్లంగి ముక్కలు సాంబారులో చాలా బాగుంటాయి అని అంటారు. కాని అందులో వేసినప్పుడు దీని వాసనలు పోదు. కానీ ముల్లంగితో చేసే పచ్చడి చాలా బాగుంటుంది.

**కావలసిన సరుకులు :** ముల్లంగి 1, టమాటాలు 2, ఉల్లిపాయ 1, ఎండుమిర్చి 6, పచ్చిశెనగపప్పు 2 స్పూన్స్, నిమ్ముపప్పు 1 స్పూన్, ఆవాలు 1/4 స్పూన్, జీర 1 స్పూన్, వెల్లుల్లి రెబ్బలు 6, కరివేపాకు 2 రెమ్మలు, పసుపు చిటికెడు, ఇంగువ చిటికెడు, చింతపండు కొంచం, ఉప్పు రుచికిసరిపడ, నూనె 2 స్పూన్స్.

**ఇలా తయారు చేసుకోవాలి :** స్టౌ మీద కడాయి పెట్టి అందులో ఒక స్పూన్ నూనె వేసి అందులో కొంచం పచ్చిశెనగపప్పు, ఎండుమిర్చిలను వేసి బాగా వేయించుకుని తీసి చల్లార్చుకోవాలి. అదే నూనెలో ముల్లంగి ముక్కలను వేసి వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అందులోనే టమాటా ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్లో వేయించుకున్న ఎండుమిర్చి, పచ్చిశనగపప్పు, చింతపండు, కొంచం జీర, 4 వెల్లుల్లి రెబ్బలు, కొంచం కరివేపాకు, చిటికెడు పసుపు వేసి పొడిలా చేసుకోవాలి. ఇవి పొడి అయ్యాక అందులో వేయించుకున్న ముల్లంగి ముక్కలు, టమాటా ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, రుచికిసరిపడ ఉప్పు వేసి మిక్సీ చేయాలి. అవసరమైతే కొంచం నీళ్లు వేసుకోవచ్చు. ఇప్పుడు స్టౌ మీద కడాయి పెట్టి అందులో ఒక స్పూన్ నూనె వేసి కాగాక ఆవాలు వేసి చిటపటలాడనివ్వాలి. అవి చిటపటమన్నాక అందులో మినపప్పు, కొంచం పచ్చిశెనగపప్పు, జీర వేసి వేయించుకోవాలి. అవి వేగాక అందులో కరివేపాకు, చిటికెడు ఇంగువ వేసి కలిపి స్టౌ ఆపి తాలింపును చేసిన పచ్చడిలో కలుపుకోవాలి. ఈ పచ్చడి వేడివేడి అన్నంలోకే కాదు ఇడ్లీలలోకి, దోశెలలోకి కూడా బాగుంటుంది.

## వంకాయ కొబ్బరి పచ్చడి

వంకాయ కొబ్బరితో పచ్చడి, ఎక్కడా ఈ కాంబినేషన్ వినలేదే అనుకుంటున్నారా, వంకాయలో పాలు పోసి వండే కూరలో కూడా కొంచం పచ్చికొబ్బరితురుము వేసుకుని వండినా బాగుంటుంది. ఈ పచ్చడి కూడా చాలా రుచిగా ఉంటుంది. అన్నంలోకే కాదు ఇడ్లీలోకీ, దోశెలలోకి కూడా బాగుంటుంది.

**కావలసిన వస్తువులు :** ఎండుమిర్చి 5, పచ్చికొబ్బరి తురుము 1/4 కప్పు, వంకాయలు 6, ఉప్పు రుచికి సరిపడ, పసుపు చిటికెడు, ఇంగువ చిటికెడు, చింతపండు కొంచం, ధనియాలు 1 స్పూన్, ఆవాలు 1/4 స్పూన్, కరివేపాకు 2 రెమ్మలు, నూనె 2 స్పూన్స్.

**ఎలా తయారు చేస్తారంటే :** స్టౌ మీద కడాయి పెట్టి ఒక స్పూన్ నూనె వేసి అందులో ఎండుమిర్చి, ధనియాలు, కొంచం జీర, మెంతులు, చింతపండు, కొన్ని వెల్లుల్లి రెబ్బలు, కొంచం కరివేపాకు, చింతపండు వేసి వేయించుకోవాలి. వేయించిన వీటిని పక్కన పెట్టి అందులోనే ముక్కలుగా కోసుకున్న వంకాయ ముక్కలను వేసి వేయించుకోవాలి. వేగి చల్లారిన ఎండుమిర్చి ధనియాల మిశ్రమానికి రుచికి సరిపడ ఉప్పును, చిటికెడు పసుపు వేసి పొడిలా చేసుకోవాలి. అవి పొడి అయ్యాక అందులో పచ్చికొబ్బరి తురుము, వేయించుకున్న వంకాయ ముక్కలను వేసి మరో సారి మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు స్టౌ మీద కడాయి పెట్టి అందులో ఒక స్పూన్ నూనె వేసి కాగాక అందులో ఆవాలు వేసి చిటపటలాడనివ్వాలి. అవి చిటపటమన్నాక అందులో పచ్చిశెనగపప్పు, మినపప్పు, జీర, దంచిన వెల్లుల్లి రెబ్బలు వేసి వేయించుకోవాలి. అవి వేగాక అందులో చిటికెడు ఇంగువ, కరివేపాకు వేసి కలిపి, ఈ పోపును చేసిన పచ్చడిలో వేసి కలిపి సర్వ్ చేయాలి. ◆

# MAHARAJAH'S INSTITUTE OF MEDICAL SCIENCES

## (M.I.M.S.)

(Sponsored by Sri Rama Educational Trust)
Nellimarla, Vizianagaram Dist , Andhra Pradesh,, India.
Ph. No. 08922-244777/ (Fax) 244333/244390



Sri Alluri Murthy Raju
Chairman





Sri Alluri
Satyanarayana Raju
Managing Trustee

## A PIONEER IN MEDICAL EDUCATION

***Offering :***

**M.B.B.S., P.G. COURSES (CLINICAL & NON CLINICAL) , HOMEOPATHY SCIENCES (BHMS), PARA MEDICAL COURSES, NURSING COLLEGE**

*With best compliments from:*

**S. MANOHAR RAJU**

**FUSION CHEMICALS & PRODUCTS PVT LTD**

**Manufacturers of:-**

- **POTASSIUM SILICATE**
  [For Welding Electrodes, Refractory Acid Resistant Mortars, Agriculture and etc]
- **LITHIUM SILICATE**
  [For Special Welding Electrodes and Constructions]
- **SODIUM SILICATE [Neutral & Alkaline]**
  [For all Industrial applications]
- **ZIRCONIUM FRIT**

**Regd. Office & Factory:**
Plot No. 8, IDA, Phase-I,Cherlapally,
Hyderabad-500 051, Telangana State, [INDIA]
Phone No.:91-040-27261880, 27261509
Fax No. 91-(040) 27262206
Email: fusion1001@yahoo.com

*RNI. No. APTEL 2008/26479*

**క్షత్రియప్రభ**

ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘమ్స్
క్షత్రియ టవర్స్, బ్లాక్ నెం. 2, ఫ్లాట్. 103,
2-1-284, నల్లకుంట, హైదరాబాద్ - 500044
ఫోన్: 040 - 2335 5244 E-mail: kshatriyaprabha@gmail.com

PRINTED MATTER

Printed & Published by : Ramesh Datla, on behalf of Federation of Kshatriya Seva Sanghams
Printed at Hitech Print Systems Limited, D.No:- 6-3-347/27,153, Sitha Nilayam, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad - 500082, Telangana State
Published at FKSS, 103, Kshatriya Towers, Block II, 2-1-284, Nallakunta, Hyderabad - 500 044. Editor : Ramesh Datla